



పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి
- కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

6లో..

అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత





ఫెన్సింగ్ పనులు పూర్తయ్యేదెన్నడో?

- గోదావరి వంతెనపై రక్షణ కరువు
- క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడుతున్న బాధితులు
- పోలీసులకు తలనొప్పిగా మారుతున్న సంఘటనలు
- కంచె నిర్మాణం పూర్తిచేయాలంటున్న ప్రజలు, ప్రజా సంఘాలు

కోల్‌సిటీటౌన్, మార్చి 13: పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలను కలిపే వంతెనపై రక్షణ కరువైంది. వంతెనపై ఇరువైపులా ఫెన్సింగ్ లేకపోవడంతో క్షణికావేశంలో పలువురు ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారు. కారణం ఏదైనా చావే పరిష్కారమనే అపోహతో గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకుంటున్నారు. రెండు జిల్లాల మధ్యలో ఉన్న ఈ వంతెనపై ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయడం పోలీసుయంత్రానికి సవాల్‌గా మారింది. వంతెనపై డ్యూటీ చేస్తున్న పోలీసు సిబ్బంది, జాలర్లు కాపాడిన ఘటనలు కూడా ఉన్నాయి.

● ఒకే రోజు రెండు ఘటనలు..

ఈనెల 7న ఒకేరోజు ఇద్దరు వ్యక్తులు వేర్వేరుగా ఆత్మహత్యకు యత్నించిన ఘటన చోటుచేసుకున్నది. మంచిర్యాలకు చెందిన ఓ మహిళ గోదావరిలో దూకగా, అదే సమయంలో అటుగా వెళుతున్న ఓ వ్యక్తి సమీపంలో ఉన్న తాడును వేసి జాలర్ల సహాయంతో కాపాడాడు. అదే రోజు ఎన్‌టీపీసీకి చెందిన ఓ మహిళ గోదావరిలో దూకేందుకు ప్రయత్నించగా టూటౌన్ పోలీసు సిబ్బంది కాపాడి ఆమెను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

● ఆత్మహత్యల నివారణకు చర్యలేవీ?

వంతెన వద్ద ఆత్మహత్యలు పోలీసు యంత్రానికి సవాల్‌గా మారుతు న్నాయి. ఇటు జనగామ, గోదావరి ప్రాంతం గోదావరిఖని టూటౌన్ పరిధిలోకి వస్తుంది. సమీపంలో వన్‌టౌన్ ఉన్నప్పటికి ఈ ప్రాంతం టూటౌన్ పరిధిలోకి వస్తుంది. టూటౌన్ పోలీసులు చెక్‌పోస్టుగా నిత్యం విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యకు యత్నించిన కొంతమందిని అడ్డుకున్న, కాపాడిన సందర్భాలున్నాయి. అలాగే గోదావరి వంతెన సగభాగం మంచిర్యాల జిల్లాలో జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది. అయితే ఇటువారు అటువైపు, అటువారు ఇటువైపు వచ్చి ఆత్మహత్యలకు పాల్పడుతుండడంతో పోలీసులకు తలనొప్పిగా మారుతోంది. గతంలో ప్రాజెక్టులతో నిండుకుండలా మారిన గోదావరిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అప్పటి ప్రజాప్రతినిధులు ప్రకటించారు. పర్యాటక కేంద్రంగా గోదావరి మార్చడం అటుంచి ఆత్మహత్యల నివారణకు వంతెనపై కంచెలు ఏర్పా టు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛంద సంఘాలు, ప్రజలు కోరుతున్నారు.

● ఫెన్సింగ్ నిర్మాణ పనుల్లో ఆలసత్వం..

గోదావరిలో ఆత్మహత్యల నివారణకు వంతెనపై ఫెన్సింగ్ నిర్మాణం కోసం రూ.3.కోట్ల 29లక్షల నిధులను గతంలో అప్పటి కార్పొరేషన్ కమిషనర్ ఉదయ్‌కుమార్ సమీకరించారు. కౌన్సిల్ ఆమోదం తెలిపినా కార్యరూపం దాల్చలేదు. ఇటీవల మరోసారి కోటి 30లక్షల రూపాయల నిధులతో ఫెన్సింగ్ పనులు ప్రారంభించారు. కానీ పనుల్లో ఆలసత్వం వల్ల ఫెన్సింగ్ నిర్మాణం పూర్తికాలేదు.

ఇప్పటికైనా ఫెన్సింగ్ పనులు చేపట్టాలి..

- మద్దెల దినేష్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, అధ్యక్షులు



గోదావరి ఆత్మహత్యలకు కేంద్రంగా మారింది. ఫెన్సింగ్ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో రూ.3.కోట్ల29లక్షలు నిధులు విడుదలైనా కార్యరూపం దాల్చలేదు. తరువాత కోటి 30లక్షలతో ఫెన్సింగ్ పనులు చేపట్టినా మధ్యలోనే నిలిచిపోయాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు మారుతున్నా వంతెనపై ఫెన్సింగ్ మాత్రం పూర్తికావడం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఫెన్సింగ్ పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి.

అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు

- మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఎమ్మెల్యే, రామగుండం



గోదావరిపై అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో తప్పకుండా ఫెన్సింగ్ నిర్మాణం చేపడతాం. రెండు జిల్లాల మధ్య ఉన్నందున ఇద్దరి సమన్వయం అవసరం. కాబట్టి సిరిసిల్లలో చేపట్టిన విధంగా ఇక్కడ కూడా పకడ్బందీగా ఫెన్సింగ్ నిర్మాణం జరిగేలా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో పాటు మంచిర్యాల జిల్లాకు చెందిన అధికారుల సమన్వయంతో పూర్తి చేసేందుకు కృషి చేస్తా. ఇప్పటివరకు జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూస్తా..

సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

- అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉన్న వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సహకార రంగాలలో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, డైరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలుచేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ఆర్డీవోగా గంగయ్య

పెద్దపల్లి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి ఆర్డీవోగా బి గంగయ్యను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నిర్మల్ జిల్లా భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. పెద్దపల్లి ఆర్డీవోగా పని చేస్తున్న సీహెచ్ మధుమోహన్‌ను వికారాబాద్ ఆర్డీవోగా బదిలీ చేశారు.

రామగుండం అడిషనల్ డీసీపీ(అడ్మిన్)గా సీ రాజు

కోల్‌సిటీ, మార్చి 13: రామగుండం అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా సీ రాజును నియమిస్తూ బుధవారం ప్రిన్సిపాల్ సెక్రటరీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమిషరేట్‌లో అడిషనల్ డీసీపీ (అడ్మిన్)గా పని చేస్తున్న రాజును రామగుండం కమిషనరేట్ డీసీపీ(అడ్మిన్)గా బదిలీ చేశారు.

తాగునీటి కొరత లేకుండా చర్యలు : డీపీవో

ఓదెల, మార్చి 13 : జిల్లాలో తాగునీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని డీపీవో ఆశలత అన్నారు. మండలంలోని లంబాడి తండా, కొమిర గ్రామాలను బుధవారం డీపీవో సందర్శించారు. ఈసందర్భంగా కార్యదర్శులకు పలు సూచనలు ఇస్తూ వేసవి ఎండలు తీవ్రం కాకముందే ఇప్పటినుంచి తాగునీటి కొరత నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లోని వీధుల వారిగా తాగునీటి అసౌకర్యాలను గుర్తించాలన్నారు. గ్రామ పంచాయితి సభలు ఏర్పాటు చేసుకోని నెలకు ఒక అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. అనంతరం రెండు గ్రామ పంచాయతీల్లోని రికార్డులను తనిఖీ చేశారు. అలాగే శ్మశానవాటిక, సెగ్రిగేషన్ షెడ్డులను ఉపయోగంలోకి తీసుకోచ్చేందుకు పరిశీలించారు. అనంతరం ప్రతి రోజు గ్రామంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించాలని కోరారు. ఆమె వెంట ఎంపీవో అబ్దుల్ వాజీద్, కార్యదర్శులు ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, మార్చి 13 : జిల్లాలోని ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయితి అధికారిణి ఆశలత అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డు, శ్మశానవాటిక, పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఇంటి పన్ను అంశాలపై గ్రామపంచాయతీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎంపీవో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లతో పాటు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

తల్లిదండ్రులకు బాలికల అప్పగింత

అంతర్గాం, మార్చి 13: ఇంటి నుంచి పారిపోయి వచ్చిన ముగ్గురు బాలికలను రామగుండం జీఆర్‌పీ పోలీసులు బుధవారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ(1098) ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌కు చెందిన మమత(16), జానకి(13), పార్వతి కుమారి(16)లు ఇంటి నుంచి పారిపోయి రామగుండం రైల్వేస్టేషన్ చేరుకున్నారు. ఆదివారం వారిని జీఆర్‌పీ పోలీసులు అదుపులోకి తీసుకుని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధి సతీష్‌కు అప్పగిం చగా, స్థానిక తబితా ఆశ్రమంలో ఉంచారు. పిల్లల తల్లిదండ్రులు రామగుండంకు రావడంతో బుధవారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీధర్, సభ్యురాలు సుమలత ఆధ్వర్యంలో అప్పగించారు. ఈ కార్యక్రమంలో జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, శ్రీనివాస్, వీరన్ననాయక్ ఉన్నారు.

పెద్దపల్లి బీజేపీ అభ్యర్థిగా గొమాసే శ్రీనివాస్

- పార్టీలో చేరిన మూడు రోజులకే టికెట్ - రెండోసారి పార్లమెంట్ ఎన్నికల బరిలోకి..



గొమాసే శ్రీనివాస్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా నేతకాని సామాజిక వర్గానికి చెందిన గొమాసే శ్రీనివాస్ ఆ పార్టీ అధిష్టానం బుధవారం ప్రకటించింది. రాష్ట్రం నుంచి మరో ఆరు నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించగా, అందులో పెద్దపల్లి ఉండడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన మూడు రోజులకే గొమాసే శ్రీనివాస్‌కు టికెట్ దక్కింది. ఇక్కడి నుంచి సోగాల శ్రీనివాస్, కాసిపేట లింగయ్య, క్యాతం వెంకటరమణ, జాడి బాల్‌రెడ్డి తదితరులు టికెట్ ఆశించినప్పటికీ వారి ఆశలు అడియాసలే అయ్యాయి. టీపీసీసీ కార్యదర్శిగా ఉన్న గొమాసే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించారు. 2014, 2019లో కూడా ఆయన ఆ పార్టీ టికెట్ కోసం వీరోచిత పోరాటం చేసినప్పటికీ టికెట్ దక్కలేదు. ఈసారైనా తనకు టికెట్ ఇవ్వాలని టీపీసీసీ పెద్దల నుంచి మొదలుకుని ఏఐసీసీ పెద్దల వరకు మొర పెట్టుకున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేత కాంగ్రెస్‌లో చేరడంతో అదే సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ తమ సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే మాత్రం తనకు రాదని భావించిన గొమాసే శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ వైపు ఓ కన్నేసి ఉంచాడు. ఆ పార్టీకి కూడా బలమైన అభ్యర్థులు లేకపోగా శ్రీనివాస్‌పై దృష్టి సారించింది. ఆయనతో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మంతనాలు జరిపారు. ఈ నెల 10న పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జీ తరుణ్‌చుగ్ సమక్షంలో పార్టీలో చేర్చుకున్నారు. ఆ రోజు పార్టీలో చేరిన శ్రీనివాస్‌తో పాటు సైది రెడ్డి, సీతారాంనాయక్‌కు కూడా పార్టీ టిక్కెట్ ఇవ్వడం గమనార్హం.

● రెండోసారి ఎన్నికల బరిలోకి..

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 2009లో టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గొమాసే శ్రీనివాస్, ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. కాటారం మండలం ధన్వాడకు చెందిన గొమాసే శ్రీనివాస్ తండ్రి సింగరేణి కార్మికుడు కావడంతో ఆయన విద్యాభ్యాసం అంతా మంచిర్యాల జిల్లాలోనే సాగింది. 1969 అక్టోబర్ 15న గొమాసే రాజయ్య, మల్లుబాయా దంపతులకు జన్మించారు. ఎంఏ రాజనీతి శాస్త్రం చదివిన ఆయన రాజకీయాలతో పాటు వ్యవసాయం, వ్యాపారం చేస్తుంటాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మంచిర్యాల, హైదరాబాద్‌లో నివాస గృహాలు ఉన్నాయి. 1982 నుంచి 1992 వరకు విద్యార్థి దశ నుంచి ఎన్‌ఎస్‌యుఐలో పని చేశారు. 1993 నుంచి 2003 వరకు యూత్ కాంగ్రెస్‌లో పని చేసి 2004 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ టికెట్ ఆశించారు. ఆ తర్వాత 2009లో పెద్దపల్లి పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ టికెట్ రాకపోవడంతో ఆయన టీఆర్‌ఎస్‌లో చేరి ఆ పార్టీ టికెట్‌పై పోటీచేశారు. అప్పుడు ఆయనకు 2,64,731 ఓట్లు రాగా, వివేక్ చేతిలో 49,017ఓట్లతో ఓటమిచెందారు. వివేక్ 2012లో టీఆర్‌ఎస్‌లో చేరగా, శ్రీనివాస్ 2014లో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పుడు కూడా పార్టీ టికెట్ ఆశించగా, వివేక్ మళ్లీ కాంగ్రెస్‌లోకి రావడంతో టికెట్ ఆయనకే ఇచ్చింది. 2018లో కూడా పార్టీ టికెట్ దక్కలేదు. పార్టీలో వివిధ పదవుల్లో పనిచేశారు. 2018లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ వ్యవహారాలను చూశారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ టిక్కెట్ ఆశించినప్పటికీ, సామాజిక సమీకరణాల దృష్ట్యా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆగం చంద్రశేఖర్‌కు టికెట్ ఇచ్చారు. ఈసారి కూడా తనకు టికెట్ వచ్చే అవకాశాలు లేవని భావించిన గొమాసే శ్రీనివాస్ బీజేపీలో చేరడంతో ఆ పార్టీ టికెట్ ఇవ్వడం గమనార్హం. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి మాల సామాజిక వర్గానికి చెందిన బీజేపీ జాతీయ దళిత మోర్చా కార్యదర్శి సోగాల కుమార్ పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులకు గొమాసే శ్రీనివాస్ ఏ మేరకు పోటీ ఇవ్వనున్నాడే వేచిచూడాల్సిందే.

రామగిరి ఖిల్లాను సందర్శించిన టూరిజం కన్సల్టెంట్స్ బృందం

రామగిరి, మార్చి 13: మండలంలోని రామగిరి ఖిల్లాను తెలంగాణ టూరిజం కన్సల్టెంట్స్ బృందం బుధవారం పర్యటించింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పర్యాటక అభివృద్ధి సంస్థ జనరల్‌మేనేజర్ ఉపేందర్ నేతృత్వంలో బృందం సభ్యులు ఖిల్లాను సందర్శించారు. రామగిరిఖిల్లా అభివృద్ధికి సంబంధించిన అవసరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

ఎలిగేడు, మార్చి 13 : మండలంలోని శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం సీఐటీయూ జిల్లాకార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, రైస్‌మిల్లు కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలుగా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైస్‌మిల్లు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు తాండ్ర అంజి, రైస్‌మిల్లు గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, పూసాల సంపత్, హరికిషన్, జాకీర్, బండారి స్వామి, ప్రసాద్, లక్ష్మయ్య, బండారి తిరుపతి, వెంకటేష్, బండారి రమేష్, సంపత్, మహేందర్, విలాస్, రవీందర్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు అవగాహన

పెద్దపల్లిటౌన్, మార్చి 13: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో బుధవారం ప్రైవేట్ ఆసుపత్రులు, సింగరేణి, ధన్వంతరి ఎన్‌టీపీసీ ఆసుపత్రులకు పలు అంశాలపై డీఎంహెచ్‌వో డాక్టర్ కె ప్రమోద్‌కుమార్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పి కృపాబాయి, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే

పెద్దపల్లి రూరల్, మార్చి 13 : మండలంలోని మారేడుగొండలో గాయత్రి పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు బుధవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. హెల్త్ ఎడ్యూకేటర్ మధు సూధన్ హాజరై పలు సూచనలు చేశారు. ప్రోగ్రాం అధికారి ఎంఏ సమద్, అధ్యాపకులు ఆమని పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ Mandapelly Jyothi D/o. Chandraiah, age : 36, Occ : Business, R/o. 10-29, Bommareddypally, Dharmaram Vill & Mdl : Karimnagar Dist Telangana garu RCC House bearing Door No. 10-29 (5-73/23/3 Old) in the Land of Extent of 242.00 Sq.yards (or) 203.28 Sq.mtrs out of Survey No. 236/a situated at Bommareddypally, Dharmaram Vill & Mdl : Registration Sub-District : Peddapally, Registration Dist: Karimnagar లో కల ఈ హద్దులు తూర్పు: Dharmaram to Peddapally R&B Road & House of Sogala Laxmirajam, పడమర : 12feet wide way, ఉత్తరం : Open land of Mandapelly Laxmi & House of LaxmiRajam దక్షిణం 18 feet wide way

కల దాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనము లో ఉండి నా క్లయింట్ శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి జగిత్యాల వారి వద్దతనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు కానీ అభ్యంతరాలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (07) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558

కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

- తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

గోదావరిఖని, మార్చి 13: రాష్ట్రంలోని ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ.145కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించతలపెట్టిన 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రామగుండం ప్రాంతంలో మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను సైతం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలలో తెలంగాణ విద్య, వైద్యరంగంలో అగ్రగామిగా ఉండే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. భావితరాలకు మానవ వనరులను అందించే విద్యను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురిచేశాయని విమర్శించారు. ప్రతి తెలంగాణ పౌరుడి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని, జిల్లాలో రూ.10లక్షలకు పెంచిన తరువాత 2000 మంది లబ్ధిదారులు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు. ప్రాథమిక వైద్యం అందించే దిశగా కార్పొరేషన్‌లో అవసరమైన చోట బస్తీ దవాఖానాల ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆర్‌ఎంపీలకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. వైద్య విద్యార్థులు ఎంబీబీఎస్‌తో ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలని, స్పెషలైజేషన్ చేయాలని సూచించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు బోధన అందించే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని,దానికి అవసరమైన మేర నిధులు సమకూర్చడం కోసం సింగరేణి సంస్థతో మాట్లాడనున్నట్టు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మెషిన్ లెర్నింగ్‌పై అవగాహన పెంచుకోవాలని మెడికోలకు సూచించారు. దేశంలోని ఎయిమ్స్, జిప్‌మార్క్ వైద్య కళాశాలస్థాయిలో ప్రభుత్వ వైద్య కళాశాలలో సైతం విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే రెండు గ్యారంటీ పథకాల అమలు చేయడం జరిగిందని, రూ.23కోట్ల జీరో టికెట్స్ ఉచిత బస్సు ప్రయాణం కింద అందించామన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ స్వతహాగా బస్సులో ప్రయాణించి పరిశీలించారన్నారు. రామగుండం ప్రాంతంలో నిరుపేద ఆటో కార్మికులందరికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని, రామగుండం ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధిపై దృష్టి సారించాలని, ఓసీపీ ఓబీ కంపెనీల్లో 80శాతం మంది యువతకు ఉపాధి కల్పించడం కోసం సింగరేణి సంస్థ సహకరించాలని కోరారు. ఆర్‌ఎఫ్‌సీఎల్, ఎన్‌టీపీసీ సంస్థలు స్థానిక యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురైనా, ఎక్కడ తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ మాట్లాడుతూ రామగుండంలో వైద్యకళాశాల ఏర్పాటుచేయాలని తాము చేసిన పోరాటాలు, ఒత్తిడి ఫలితంగానే గత ప్రభుత్వం సింగరేణి సంస్థ ద్వారా రామగుండంలో వైద్య కళాశాల పనులు చేపట్టిందన్నారు. రామగుండంలోని వైద్యకళాశాలకు అధునాతన ఆసుపత్రి ఉండాలనే సంకల్పంతో మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవనం మంజూరుచేశామన్నారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో రూపొందించిన మంత్రి శ్రీధర్‌బాబు వాటి అమలులోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని, రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.100కోట్ల నిధులు, గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం రూ.30కోట్ల నిధులను మంజూరుచేశారని, సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే 12వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, సీపీ శ్రీనివాస్, మేయర్ బంగి అనీల్ కుమార్, ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్, ఆర్‌జీ-2 జీఎం సూర్యనారాయణ, కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

సేల్స్ గర్ల్స్ కావలెను

మా షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర : న్యూ స్టార్ గార్మెంట్స్, అస్లామి సిటీ సెంటర్, రాజీవ్ చౌక్, కరీంనగర్. సెల్ : 95150 80148

AJK-185666

BUILDING FOR SALE

★ UPAGNA HOMES Ramakrishna Colony Karimnagar Gated community 33" Road W/F 173 SY 1200sft P/A Cell : 99665 74878 / 93969 58058

AJK-185635

CHANGE OF NAME

★ I, MOHAMMED BADURZAMA S/O. MOHAMMED QAMARUZAMA R/O. H.NO. 8-210, LAMD COLONY, THIMMAPUR, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS "MOHAMMAD BADAR UZ ZAMA " S/O. MOHAMMED QAMARUZAMA.

AJK-15072

పాస్‌పోర్ట్ పోయినది

గోప్ప జనార్దన్ రెడ్డి, తండ్రి : జొక్కిమ్ రెడ్డి, నివాసం : రానిపురం, మం॥ కొత్తపల్లి (H), జిల్లా : కరీంనగర్. నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. A5887788 పోయినది. దొరికినవారు తెలుపగలరు. సెల్ : 88974 63988

AJK-15073

CHANGE OF NAME

★ I, SHAJAH W/O. MOHAMMAD MOINODDIN R/O. H.NO: 6-2-364, HUSSAINIPURA, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS "SHAJAHA BEGUM " W/O. MOHAMMAD MOINODDIN.

AJK-15072

CHANGE OF NAME

★ I,SOLLU YADAGIRI S/O. SOLLU MAISAIAH R/O. H.NO.11-22, SHANIGARAM, KOHEDA, SIDDIPET. HAVE CHANGED MY NAME AS " SOLLU YADAIAH" S/O. SOLLU MAISAIAH.

AJK-15072

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బెరం ట్యూ పార్క్, జనరల్4/1,TTC, దానే బేలాపూర్ రోడ్,మస్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 22-03-2024 వేలం చిరునామా: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీసు, గంగా రెడ్డి రోడ్, 2వ అంతస్తు,వెంకటేశ్వర టాకీస్ ఎదురుగా మంచిర్యాల.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
LXMNRPJ2309050007	RAMU ARUGULA		REDDY
LXMNRPJ2309070012	PRAVEEN KUMAR KAM-PELLY	LXMNRPJ2309250009	TAJUDDIN MOHAMMAD
LXMNRPJ2306140006	ANANDKAR SHANKAR	GPDLYPJ2309110010	VENKATASWAMY NANDI
LXMNRPJ2309160008	SUNCHULA RAKESH		
LXMNRPJ2309190001	VANUKURI RAJASHEKAR		

వేలం తేది: 21-03-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,ఎల్ ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
JAGTIPJ2309140003	BUJJAVVA SIRAVENI	HUNBDPJ2309150014	THIRUPATHI REDDY BADDAM
JAGTIPJ2309190005	VIJAYA SUNKE	HUNBDPJ2309160007	SANTHOSH DAMMU
JAGTIPJ2309190008	VIJAY	HUNBDPJ2309190019	RAJASHEKAR REDDY EPPA
JAGTIPJ2309250004	SRINIVAS	HUNBDPJ2309200017	SAMPATH KUMAR BOINI
JAGTIPJ2309270001	VALLEPU SRIKANTH	HUNBDPJ2309200013	RAJASHEKAR REDDY EPPA
HUNBDPJ2309090013	PRAMEELA ALUGU	HUNBDPJ2309200009	RAJA KRISHNA PESARU
HUNBDPJ2309110003	BALAIAH SATTU	TKARIPJ2309130001	SANJEEV GANTA
HUNBDPJ2309110020	RAGHUPATHI BUKYA	KORTLPJ2309300001	BOTH DHANRAJ
HUNBDPJ2309120001	SAMPATH KUMAR KANNEBOINA	MTPL1PJ2309050001	PODETI RAMU
HUNBDPJ2309120002	NIRMALA BANOTH	MTPL1PJ2309140004	MAHENDER ANUPA
HUNBDPJ2309130002	RAMESH BATHINI	MTPL1PJ2309270002	RASOOL DUDEKULA
KMNG2PJ2309070003	MD SAMEERODDIN	HUNBDPJ2309220005	Sandhya Rani Gande
KMNG2PJ2309070004	MD SAMEERODDIN	HUNBDPJ2309230009	RAJIREDDY ALETI
KMNG2PJ2309260004	MD SAMEERODDIN	HUNBDPJ2306240010	PARSHARAMULU MOTHUKULA
KMNG2PJ2309280004	RAVINDER CHARY KANDARAPU	HUNBDPJ2309270002	SRINATH DHARMAPURI
KNMG3PJ2309130002	SWAPNA PERUKA	HUNBDPJ2309290005	THIRUMALA CHATLA

వేలం. తేది: 21-03-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-8-588,3 వఅంతస్తు,వైష్ణవి హీరో హోండా షోరూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
HUZRDPJ2306140003	LAXMAN GADALA	JMKNTPJ2309190001	RAVI EDUMULLA

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ **ఎం.అశోక్ కుమార్** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 14.03.2024
స్థలం: కరీంనగర్/నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70 ఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	PVR ఎస్ఎల్ఎన్ టెర్మినస్ - గచ్చిబౌలి 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25		ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX జీవీకే మాల్ 1.35PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	సినీమ్యాక్స్ - సనత్‌నగర్ 1.00PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM		ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 10.45,4.30,7.30,10.35	బివోలి - సికింద్రాబాద్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM	శ్రీ శాంతి సినిమాస్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	సుధా - శాలిబండ 1.40PM	సినీటౌన్ - మియాపూర్ 1.45PM	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఎంపీ మాల్ - కాంప్లెక్స్ 1.15PM	Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35
PVR ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 10.20PM	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.25,1.15,7.15,10.20		
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	10.50,1.35,4.30,7.35,10.30		

వరంగల్ · నిజామాబాద్ · కరీంనగర్ · నల్గొండ · మహబూబ్‌నగర్ · ఖమ్మం · మెదక్ · ఆదిలాబాద్ · రంగారెడ్డి · రాయచూర్

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	ఎం.పి మాల్ - కాజాగూడ 11.10am
పీవీఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	జీవీకే - మదీనగూడ 1.20pm
పీవీఆర్ - ముసారాంబాగ్ 5.45pm	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తాక్కూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ శివ - అమీర్‌పేట్ 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీప్లెక్స్ - ఆర్.సి.పురం 11.10pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నార్సింగి 7.20pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శాంతి సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
పీవీఆర్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
పీవీఆర్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
ఎస్ఎల్ఎన్ నోవా - మల్లాపూర్ 4.50pm	జీవీకే - బంజారాహిల్స్ 10.45,4.45
జీవీకే మాల్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.00,7.45
ఎం.పి మాల్ - కాజాగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
జీఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm	సినీమ్యాక్స్ - సనత్‌నగర్ 7.30pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm	బివోలి - సికింద్రాబాద్ 11.00am
ఎం కాస్మోస్ మాల్ 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm
సుధా - శాలిబండ 8.05pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	ఏషియన్ స్వగృహ - చందానగర్ 4.25pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
- PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
- PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
- PVR ఎస్ఎల్ఎన్ నోవా - మల్లాపూర్ 1.30pm
- INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
- INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
- Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
- మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రేపటి నుండి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణ/వెంకటేశ్వర 70 ఎ/సి - కూకట్ 11.15,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	శ్రీరామ కాంప్లెక్స్ - ఆర్.సి.పురం
బివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40	భ్రమరాంబ 70ఎంఎం - వనస్థలిపురం
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	మహేశ్ 70ఎంఎం - వనస్థలిపురం
తాక్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm	స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాక్కూరి - ఇసిఐఎల్ 11.00AM

రేపే బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30AM | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సఫిల్‌గూడ
తాక్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM | 11.00,2.00,6.00,9.00

- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
- PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
- PVR ఎస్ఎల్ఎన్ నోవా - మల్లాపూర్ 4.50pm
- INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
- ఏషియన్ సినీమాస్ - ఆర్.సి.పురం 4.30pm
- ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
- మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
- జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

NAVODAYA PICTURES 9505093322, 9848028739

BHIMAA SHIVA THANDAVAM **నేడే చూడండి**



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ఏషియన్ తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు..

బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడితున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న

ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.



మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్రి?



నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు

ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గ మధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్దన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కషిష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పాముపైన పోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపూరావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరి





పింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

సంక్షిప్త సమాచారం

● ఫైటింక్లయిన్‌కాలనీ : కాలనీకి చెందిన బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర నాయకుడు ఎంఏ అబ్బాస్ బుధవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపామున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

● కోల్‌సిటీటౌన్ : గోదావరిఖని పరుశురాంనగర్‌కు చెందిన గడ్డి రాజకొమురయ్య(50) అనేవ్యక్తి మంగళవారం రాత్రి మృతిచెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో రాజకొమురయ్య నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

● కోల్‌సిటీటౌన్ : గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తోకల కళ్యాణికి సీతారామచంద్ర స్వచ్ఛంద సేవ సంస్థ బుధవారం చేయూతను అందించింది. సంస్థ సభ్యుడు గడ్డం వాసంతి వెంకటేష్ 50 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. మాతంగి శివరాజ్, మిట్టపల్లి అశోక్, చందా చంద్రమోహన్, మద్దెల తిరుపతి, నరేందర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

● మంథని : నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో కోల్పోతున్న తమ భూములను పాత రిజిస్ట్రేషన్ ధరల ప్రకారం కాకుండా కొత్త భూముల రిజిస్ట్రేషన్ ధరల ప్రకారం తమ భూములు ప్రభుత్వం కొనుగోలు చేయాలని విలోచవరం గ్రామానికి చెందిన గాజుల విజయలక్ష్మి బుధవారం మంథని ఆర్డీవో హనుమానాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. తాము కోల్పోతున్న భూములకు ఎకరానికి రూ.35 లక్షల నుండి 50 లక్షల వరకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తమకు భూమి తప్ప వేరే బతుకు దెరువుకు వేరె ఆధారం లేదని వినతి పత్రంలో కోరారు.

● ముత్తారం : మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శుక్రవారం పల్లి గ్రామంలో సీసీ రోడ్లను కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● రామగిరి : మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుర్మపల్లిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన రూ.10లక్షలతో నిర్మాణం చేపట్టబోయే సీసీ రోడ్డు పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, ఎంపీటీసీ సందీప్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి, గంట పద్మ, ముచ్చకుర్తి శ్రీనివాస్, చొప్పరి రాజయ్య, ఈరు సతీష్, స్వామి, రేండ్ల కృష్ణామూర్తి, దాసరి మనోజ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

● సుల్తానాబాద్ : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఈసారి జరిగే ఎన్నికల్లో స్థానికునికి అవకాశం కల్పించాలని ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ వి నతానియేల్ ఓటర్లకు సూచించారు. సుల్తానాబాద్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజవర్గంలో స్థానికున్ని ఎన్నుకవడం ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి అభివృద్దే లక్ష్యంతో తాను ఈ ఎన్నికలలో ఎంపీగా పోటీ చేయబోతున్నానన్నారు. సమావేశంలో నరోత్తంరెడ్డి, డొడ్డె బాపు పాల్గొన్నారు.

● పెద్దపల్లి రూరల్ : గ్రామాల్లో బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్‌ఛార్జి సీఐ శీరిష అన్నారు. బుధవారం మండలంలోని గోపయ్యపల్లిలో ఎక్సైజ్ ఎస్ఐ సరిత ఆధ్వర్యంలో పలు దుకాణాలను తనిఖీ చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

● ముత్తారం : మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బీసీ విద్యార్థి సంఘం నాయకుడు రాఘవాచారి పెన్నులు, పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో విశ్వరామ్‌గౌడ్, రాకేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

● ఓదెల : మండలంలోని కనగర్తిలోగల దాసరి పద్మ హన్మయ్య హైస్కూల్‌లో బుధవారం పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఎస్‌పీ కరీంనగర్ పార్లమెంటరీ ఇన్‌చార్జి దాసరి ఉష హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి.

● పాలకుర్తి : మండలం పరిధిలోని ఈసాలతక్కళ్లపల్లికి చెందిన ఒడ్నాల కిషన్ అనేవ్యక్తి సెల్‌ఫోన్‌ను బసంత్‌నగర్‌లో పోగొట్టుకోగా సీఇఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను కనిపెట్టి బుధవారం బాధితుడికి ఎస్ఐ స్వామి అందజేశారు.

● పాలకుర్తి : బసంత్‌నగర్ ఎస్ఐలు ఆర్ స్వామి, శివాజీరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పాలకుర్తి గ్రామశివారులో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరు మందుబాబులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

● ముత్తారం : మండలంలోని ఖమ్మంపల్లి నుంచి ఓడేడు వరకు 15 కిలోమీటర్ల మేర రోడ్డును మంజూరుచేసిన మంత్రి దుదిల్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేశారు. మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెలరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

● పెద్దపల్లిటౌన్ : బెస్ట్ సర్వీస్ సొసైటీ అవార్డుకు లిటరసీ అవేర్నెస్ జిల్లా కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి ఎంపిక అయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతం, తదితరులు పాల్గొన్నారు.

● కరీంనగర్ టౌన్ : బాబ్లీ కేసులో తెలంగాణ శాసన సభ్యులు గంగుల కమలాకర్, ప్రకాశ్‌గౌడ్, చింతకుంట విజయరమణరావులు బుధవారం మహారాష్ట్రలోని బిలోలి సెషన్ కోర్టుకు హాజరయ్యారు. బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టి ఆందోళన చేసిన ఘటనపై నమోదైన కేసులో వారు బిలోలి సెషన్ కోర్టుకు హాజరయ్యామన్నారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

కోల్‌సిటీటౌన్, మార్చి 13: రాబోయే పదవతరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవతరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. పరీక్షకు ఏవిధంగా సన్నద్ధం అవుతున్నారని తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అందించే సూచనలు పాటిస్తే తప్పనిసరిగా వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందన్నారు. అలాగే ఉపాధ్యాయులు కూడా బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు ఉదయం ఉపాధ్యాయులు వేకప్ కాల్స్ చేయాలని, విద్యార్థులు ఉదయం రెండు గంటలపాటు చదువుకోవాలని, ప్రతి రోజు తప్పనిసరిగా పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని వీటి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు పాలొన్నారు.

రసమయి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్

భగత్‌నగర్, మార్చి 13: కరీంనగర్ కదనభేరి సభలో రసమయి బాలకిషన్‌చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్‌కుమార్ ఒకప్రకటనలో అన్నారు. బీజేపీలోకి రానీయలేదనే అక్కసుతోనే బండి సంజయ్‌పై రసమయి అవాకులు పేలుతున్నారన్నారు. దళిత భూములను ధనవంతులకు కట్టబెట్టాడన్నారు. కళాకారుల ఉద్యోగాలను అమ్ముకున్న చరిత్ర రసమయిదన్నారు. అసైన్డ్ భూములు లాక్కొని రియల్ దందా చేసిందిమీరన్నారు. మానకొండూర్ నియోజక వర్గంలో నీ అరాచకాలను, కుట్రలను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఎన్నో కుటుంబాల్లో చిచ్చులు పెట్టారన్నారు. మలి దశ ఉద్యమంలో జనించిన ధూంధాం సకల జనుల చేతనకు ప్రతిరూపంగా నిలిచిన వేలాది మంది కళాకారులకు జీవన భృతి ఇవ్వకుండా వాళ్లను జీతగాళ్లగా మార్చారన్నారు. బీఆర్ఎస్ నియంతృత్వ పాలనను ఎండగట్టి ప్రజాసంగ్రామ యాత్ర చేసి బీఆర్ఎస్‌ను గద్దెదించేలా చేసింది బండిసంజయ్ అని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం బండి సంజయ్ చుట్టూ తిరిగింది నీవు కాదా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బండి సంజయ్ 2 లక్షల మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. ఎన్నికల్లో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించిన దమ్ము ఉన్న నాయకుడు బండి సంజయ్ అని పేర్కొన్నారు. ఆ సవాల్‌ను స్వీకరించే దమ్ము మీకుందా అని ఎస్ కుమార్ ప్రశ్నించారు.

విద్యాసంస్థల్లో వీడ్కోలు, వార్షికోత్సవాల హంగామా



గోదావరిఖనిలో డ్యాన్సులు చేస్తున్న విద్యార్థులు



ముత్తారంలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కోల్‌సిటీటౌన్, మార్చి 13: గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో బుధవారం పదవతరగతి విద్యార్థులకు ఫెర్‌వెల్ డే ఉత్సాహ భరితంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ మంజులాశ్రీనివాస్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు హుషారెత్తించాయి. పాఠశాల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో లలిత పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి, లింగం శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్,బద్రి శ్రీనివాస్, స్రవంతి, మంజుల, ఖాజాబీ మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ హైస్కూల్ వార్షికోత్సవం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు హాజరయ్యారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ బిరుదు సమతక్రిష్ణ, ఎంపీపీ బాలాజీరావు, జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాశ్‌రావు, ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి, సాయిరి మహేందర్, ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

మంథని మార్చి 13: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంపై మంథని ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. బుధవారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్‌లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పాలభిషేకం నిర్వహించి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు నల్మాచు ప్రభాకర్, ఎల్లంకి వంశీ, ఓల్లాల సత్యనారాయణ, కొమురవెల్లి విజయ్ కుమార్, రేపాల నాగన్న, కొంతం వివేక్, ఓల్లాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి : మండల ఆర్యవైశ్యులు బుధవారం మండలంలోని సెంటినరీకాలని తెలంగాణ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకులు ముస్త్యాలశ్రీనివాస్, శ్రీనివాస్, కురిమిళ్ళ సుధాకర్, కాసంసంతోష్, దొంతుల సురేష్, గుండయ్య, గుండా శంకరయ్య, కెసెట్టి శ్రీనివాస్, కొమురవెల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు బుధవారం ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు యాంసాని రాఘవులు, కొల్లేటి అశోక్, ఎంపీటీసీ రావి సదానందం, ఇమ్మడి శ్రీనివాస్, రావి రవి, ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు : మండల కేంద్రంలోని అంబేడ్కర్‌చౌక్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే విజయరమణరావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎల్లంకి రాజేశం, తాటిపల్లి సతీష్‌బాబు, సింగిల్‌విండో డైరెక్టర్ తాటిపల్లి రమేష్‌బాబు, అక్కినపల్లి నాగరాజు, కేశెట్టి విద్యాసాగర్, లింగమూర్తి, నాగభూషణం, రాఘవేంద్ర, లక్ష్మణ్‌కుమార్, రాజేంద్రం, గంప రాజశేఖర్, శ్రీనివాస్, తిరుపతయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్ : మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయమని మున్నూరుకాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ తెలిపారు. జిల్లాకేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కార్పొరేషన్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దపల్లి రూరల్ : మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుపై మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. రాగినేడులో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు. రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడిశెట్టి మోహన్, పూదరి కిషన్, దాసరి రాజేశం, చింతపండు స్వామి, సత్తయ్య, శంకరయ్య, రాజేశం, రమేష్, శ్రీనివాస్, వినిత్, సంతోష్, మధు, అనిల్, సాగర్, మల్లేష్ పాల్గొన్నారు.


'నిర్మాణాలు కూల్చివేయడం బాధాకరం'

మంథని మార్చి 13: మంథని పట్టణంలోని పలువురి ఇంటి నిర్మాణాలను మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్రమ నిర్మాణాల పేరుతో కూల్చివేయడం బాధాకరమని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్‌లాల్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడేళ్ల క్రితం పాలకవర్గం, అధికారుల అనుమతులతో ఇంటి నిర్మాణాలు చేసుకున్నారని, కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేస్తున్నామని అధికారులు చెబుతున్నారని, అసలు కోర్టులో కేసు వేసిన వ్యక్తి ఎవరన్నారు. ఈ ప్రాంతానికి నాయకత్వం వహిస్తున్న నాయకుడి కార్యకర్త ఇలా పేదోళ్ల ఇళ్లను కూల్చివేయిస్తున్న తీరును పాలకులు తప్పు పట్టరా అని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదోడి ఇంటి జోలికి వెళ్లలేదని, గుర్తుచేశారు. కౌన్సిలర్‌లు గర్రెపల్లి సత్యం, కాయితి సమ్మయ్య, నాయకులు మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, సుల్తాన్ ఆసిఫ్‌ఖాన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనపై నిర్లక్ష్యం

కళ్యాణ్‌నగర్, మార్చి 13: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం 355పడకల ఆసుపత్రి నిర్మాణం శంకుస్థాపన ఏర్పాట్లలో ఆర్‌అండ్‌బీ, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. మంత్రి పర్యటన మంగళవారం రాత్రి ఖరారు కాగా ఆర్‌అండ్‌బీ అధికారులతో పాటు ఆసుపత్రి నిర్మిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించారు. మంత్రి వచ్చే వరకు కూడా ఏర్పాట్లు పూర్తి కాలేదు. మేయర్ బంగి అనీల్ కుమార్, కార్పొరేటర్ మహంకాళి స్వామి బుధవారం ఉదయం ఆసుపత్రికి చేరుకుని పనులను వేగవంతం చేయించారు. బ్యానర్‌పై ఉమ్మడి జిల్లా మంత్రి ఫోటోను ఏర్పాటు చేయలేదు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోటోను ఫ్లెక్సీని అంటించారు.

అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత



పట్టుబడిన నిందితులతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ధర్మారం, మార్చి 13: మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఖైరెడ్డిపల్లిలో మూల రాజిరెడ్డి ఇంటిలో అక్రమంగా నిల్వచేసిన 90 క్వింటాళ్ల రేషన్ బియ్యంను బుధవారం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది దాడులు చేశారు. అక్రమంగా 90 క్వింటాళ్ల రేషన్ బియ్యంను పర్వతం శ్రీనివాస్, పర్వతం తిరుపతి, చింతల శ్రీనివాస్, చింతల తిరుపతిలు నిల్వ చేశారని గుర్తించారు. వీటి విలువ రూ.2లక్షల 70వేలు ఉంటుంది. ఇంటిపై దాడి చేయగా మంచిర్యాల జిల్లా హాజీపూర్‌కు చెందిన పర్వతం శ్రీనివాస్(ప్రస్తుతం కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండలో నివాసం ఉంటున్నాడు), కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన పర్వతం తిరుపతిలను అదుపులోకి తీసుకున్నారు. వీరు అక్రమంగా నిల్వ చేసిన 90క్వింటాళ్ల రేషన్ బియ్యంను తదుపరి విచారణకు ధర్మారం పోలీసులకు అప్పగించినట్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన చింతల శ్రీనివాస్, చింతల తిరుపతి పరారీలో ఉన్నారని వారు తెలిపారు.

ముగిసిన సీతారామచంద్రస్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు


ధర్మారం, మార్చి 13: మండల కేంద్రంలోగల సీతారామచంద్రస్వామి ఆలయంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన పుష్కర బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. మాజీ మంత్రి, పెద్దపల్లి ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌లు రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఆలయ కమిటీ చైర్‌పర్సన్ పూస్కూరి పద్మజ, మాజీ సర్పంచ్ పూస్కూరి జితెందర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న అడ్లూరి

సీతారామాలయంలో బుధవారం సాయంత్రం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ఆయన పూజలు చేశారు. ఆలయ పూజారులు ఆయనకు తీర్థ ప్రసాదం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, నాయకులు ఉన్నారు. కాగా మండలంలోని చామనపల్లి గ్రామంలో జరిగిన మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. లక్ష్మణ్‌కుమార్‌ను నిర్వాహకులు సన్మానించారు.



పూజలు చేస్తున్న కొప్పుల ఈశ్వర్, పుట్ట మధు



బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామక ఆదేశాలపై ఉద్యోగుల సంబరాలు

గోదావరిఖని, మార్చి 13: సింగరేణిలో పని చేస్తున్న బీసీ ఉద్యోగుల పోరాట ఫలితంగా సింగరేణిలో బీసీ లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించాలని ఆదేశాలు జారీ చేయడం శుభ పరిణామమని ఎస్‌బీసీఈఏ నాయకులు దేవచారి అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, సింగరేణి సీఎండీ బలరాం, ని ఎస్‌బీసీఈఏ వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు చిలుక శ్రీనివాస్ చిత్రపటాలకు పూలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీఎం(క్యూఎం) సాయిప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాజన్న, బంగారు సారంగపాణి, శ్రవణ్ కుమార్, గంట మధు, బత్తుల పోషయ్య, సదానందం, పద్మ పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

రామగిరి, మార్చి 13: సింగరేణి సంస్థ ఆర్జీ-3,ఏపిఏ డివిజన్ పరిధిలో డబ్ల్యూపీఎస్‌జీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం రాణిరుద్రమాదేవి క్రీడాప్రాంగణంలో సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన వార్షికోత్సవాన్ని సమావేశానికి ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రఘుపతి, ముప్పిడి రవీందర్‌రెడ్డి, సునీల్‌ప్రసాద్, క్రీడా కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, నాయకులు వైపీ రావు, కోట రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులను సద్వినియోగం చేసుకోవాలి



ఈజీఎస్ పనులను పరిశీలిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్

పెద్దపల్లి రూరల్, మార్చి 13: గ్రామాల్లో చేపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవిందర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో చేపడుతున్న పనుల్లో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని అన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను రక్షించాలని, నర్సరీల్లో మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. శ్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్లులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీడీ సత్యనారాయణ, ఏపీవో రమేష్‌బాబు, ఈజీఎస్ జేఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, కార్యదర్శి రవిందర్‌రెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

మంథని మార్చి 13: మంథని పట్టణంలో బుధవారం జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సాధికారిత కోఆర్డినేటర్ డాక్టర్ దయా అరుణ మాట్లాడుతూ బాలికల ఉన్నత విద్య మరియు చైల్డ్ మ్యారేజెస్, టోల్ ఫ్రీ నెంబర్స్ మొదలైన వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చట్టాలపై అవగాహన కల్పించడానికి మంథని పోలీస్ స్టేషన్‌ను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుమలత, మంథని ఎస్సై వెంకటకృష్ణ, షీటీం ఎస్సై రాజేంద్రప్రసాద్, డాక్టర్ శివాని పాల్గొన్నారు.

'అనుమతులు ఉన్నా ఇంటిని అక్రమంగా కూల్చారు'

మంథని మార్చి 13: ఇంటి నిర్మాణానికి అన్ని అనుమతులున్నా అక్రమంగా మున్సిపల్ అధికారులు కూల్చివేశారని వ్యాపారి వొల్లాల సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ అనుమతులతో బిల్డింగ్ నిర్మాణం చేశానని, ఆ సమయంలో రెండు అంతస్తులకు పర్మిషన్ తీసుకున్నానన్నారు. మూడో అంతస్తుకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇంకా అనుమతులు ఇవ్వలేదన్నారు. అయితే బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన మూడేళ్ల తర్వాత అనుమతులు లేవంటూ, నోటీసులు ఇచ్చామంటూ మున్సిపల్ అధికారులు వచ్చి బిల్డింగ్‌ను ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డింగ్ నిర్మాణ సమయంలో ఆర్‌అండ్‌బీ అధికారుల ఆదేశాల మేరకు సెట్ బ్యాక్‌తో నిర్మాణం చేశామని తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరారు.

కల్వచర్ల శ్మశాన వాటికలో ఆధునీకరణ పనులు

రామగిరి, మార్చి 13: మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలో రేండ్ల వెంకటయ్య స్మారకంగా నిర్మాణం చేపట్టిన శ్మశాన వాటికలో వెంకటయ్య తనయుడు, సింగరేణి కార్మికుడు రేండ్ల కుమారస్వామి తన సొంతంగా రూ.3లక్షలతో ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. శ్మశాన వాటికలో స్నానాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి స్నాన ఘట్టాలు, వాటర్ ట్యాంక్, షావర్స్, బోర్ ఏర్పాటుకు బుధవారం భూమి పూజ చేపట్టి పనులను ప్రారంభించారు. ఆయన వెంట స్థానిక నాయకుడు బూస బాపన్న, ఆనవేని శ్రీనివాస్, కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

'మాజీ ఎమ్మెల్యే చందర్ చిల్లర మాటలు మానుకోవాలి'

పాలకుర్తి, మార్చి13: రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చిల్లర మాటలు మానుకోవాలని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్, బసంతనగర్ కేశోరాం కంపెనీ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డిలు మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో మంజూరు చేయించిన నిధులనే తాము తెచ్చినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి టియూఎఫ్‌డిసి నిధులు 100 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ఈకార్యక్రమంలో కేశోరాం పర్మినెంట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ యాదవ్, బసంత్‌నగర్ మాజీ సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్, మేకల గంగమ్మ, రావుల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

సుల్తానాబాద్, మార్చి 13: కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలని కుమ్మర సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. సుల్తానాబాద్ పట్టణంలో వారి ఆధ్వర్యంలో బుధవారం మొల్ల జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమ్మరి సంఘం రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షులు టీకె శ్రీనివాస్, నాయకులు నల్లవెల్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి టీకే రమేష్, సత్యనారాయణ, సాయిలు, లచ్చయ్య, రవీందర్, విజయ్, సంజీవ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

సుల్తానాబాద్, మార్చి13: సుల్తానాబాద్ పట్టణంలోని పలు దేవాలయాల ధర్మకర్తల మండలులచే బుధవారం దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పల్లా మురళి, రాజేశం, శ్రీదేవి, దుర్గయ్య,సుమన్ లు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పల్లా మురళీని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అలాగే శివాలయంలో జరిగిన కార్యక్రమంలో అల్లెంకి సత్యనారాయణ, గందె రాజు, చేపూరి రవీందర్ గౌడ్, దూడం లింగమూర్తి, పండతులు వల్లకొండ మహేష్‌లు ప్రమాణ స్వీకారం చేసి చైర్మన్‌గా అల్లెంకి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పూసాల శంభునికుంట వద్ద గల శివాలయంలో జరిగిన కార్యక్రమంలో ధర్మకర్తల ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్‌గా వేగోళం శంకర్‌ను చైర్మన్ గా ఎన్నుకున్నారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని పెరికెగిద్ద అంజనేయ స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం కూడా చేయించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, జడ్పీటీసీ మినుపాల స్వరూప ప్రకాష్‌రావు, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, కేడీసీసీబీ డైరక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోలం అబ్బయ్యగౌడ్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేత

కాల్వశ్రీరాంపూర్, మార్చి 13: మండలంలోని వెన్నంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన ఎంబడి తిరుపతి రూ.18వేల విలువ చేసే కుట్టుమిషన్లను బుధవారం అందజేశారు. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అడిగిన వెంటనే కుట్టు మిషన్లు అందజేసిన ఎంబడి తిరుపతిని ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దొమ్మటి ప్రభాకర్, వెల్తురు రమేష్, కంది ఆనంద్, కూర్మ మధుకర్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రపంచ ల్యాబ్ టెక్నీషియన్ల దినోత్సవం

కళ్యాణ్‌నగర్, మార్చి 13: ప్రపంచ మెడికల్ ల్యాబ్ దినోత్సవం సందర్భంగా బుధవారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ అశోక్ కేక్‌కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీపై వెళుతున్న ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్, మల్లారెడ్డిని బుధవారం ల్యాబ్ హెడ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రాజ్‌కమల్, శేఖర్, శ్రీధర్, అజయ్, సంపత్, రాజిరెడ్డి, శ్రీనివాస్, స్వప్న, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కల్చరల్, మార్చి 13 : ఎస్టీటీ ఉచిత శిక్షణకు ఈనెల 22 వరకు దరఖాస్తులు సమర్పించాలని కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు డాక్టర్ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు ఫోన్ నంబర్ 0878 2268686 లో సంప్రదించాలని పేర్కొన్నారు.